# వృద్ధుల శ్రేయస్సే ఈ తరం ప్రధాన లక్ష్యం కావాలి

## సేవాశ్రమం రజతోత్సవ వేడుకల్లో వక్తల అభిభాషణ – PART II

### ఇదొక బృందావనం

సేవాశ్రమం సేవాశనంలో జీవితం గడుపుతున్న వెంకటరెడ్డిగారు సేవాశ్రమం కాన్మెట్స్ తరఫున ఈ వేదికపై మాట్లాడారు. సేవాశ్రమం ఎలా పనిచేస్తాంలో ఆయన స్వయంగా తన అనుభవాన్ని వివరించారు. భద్రంగారు 25 సంవత్సరాల క్రితం ఈ సమాజానికి ఏదైనా సేవ చేయాలి అని ఆలోచించారు. ఏటుంటే సేవ చేయాలి? ఎవరికి సేవ చేయాలి? అనే సందిగ్ధంలో పడీ వృద్ధులైన తల్లిదండులకు సేవ చేయాలని నిర్ణయించుకున్నారు. ఎందుకంటే ఈ దేశంలో కాదు, యావత్ ప్రపంచంలో పిల్లల ఆదరణకు నోచుకోలేక ఏకాకిగా జీవిస్తూ అనేక సమస్యలు ఎదుర్కొంటున్న వృద్ధులకు ఏదైనా సేవాశ్రమం ఏర్పాటు చేయాలన్న ఉద్దేశ్యంతో దీనిని స్థాపించారు. ఆయనకు దుర్గాలక్ష్మిగారు తోడయ్యాడు వారిద్దరూ కలిసి 25 సంవత్సరాలు ఈ ఆశ్రమాన్ని ముందుకు నడిపించారు. ఇది ఒక సేవాశ్రమం కాదు ఇది ఒక సంచనవనం ఇదొక బృందావనం .

బృందావనంలో శ్రీకృష్ణుడు అన్నాడో లేడో గాని కుచేలుడు మాత్రం ఉన్నాడు. దుర్గామాత ఉంది. మదర్ థెరిస్సా ఉంది. మేరీమాత ఉంది. వీళ్ళ ఆధ్వర్యంలో ఇక్కడున్నటువంటి ఆశ్రమవాసులు చాలా సుఖసంతోషాలతో గడుపుతున్నాడు అయితే ఒక ధనికుడు ఎంత సంపాదించినాగానీ ఇంకా సంపాదించాలి. ఏదో చేయాలి. ఏదో శొధించాలి. ఏదో సాధించాలి అని తాపత్రయపడుతూ ఉంటాడు.

అదేవిధంగా భద్రంగారు. దుర్గాలక్ష్మిగారు కూడా సంతకాలం వృద్ధాశ్రమానికి సేవచేసిన తరవాత కూడా ఇంకా ఏదో చేయాలి అనే ఉద్దేశంతో, తపనతో ఉన్నారు. ఇప్పుడు భద్రంగారు విశ్రాంతి తీసుకోబోతున్నారు. ఆయన తన శేషజీవితాన్ని భద్రంగా గడపాలి ఆయన రిటైర్మెంట్ తీసుకున్నప్పటికీ కూడా ఆయన ఆలోచనలన్నీ ఎప్పుడూ ఈ ఆశ్రమం గురుంచే ఉంటాయి. తర్వాత వచ్చిన యాజమాన్యం విజయకుమార్ గారు, మేజర్ జనరల్ రవీంద్రకుమార్ గారు సారథ్యంలో ఈ ఆశ్రమం ఇంకా ఎంతో అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నాను అన్నారు.

### వృద్ధులకు సొంత ఇల్లు ఈ పేరాశ్రమం కె.జి.రంగనాధన్ గారు

అనంతరం సేవాశ్రమం కమిటీ సభ్యులు కె.జి.రంగనాథన్ గారు మాట్లాడారు. సేవాశ్రమం కమిటీలో సభ్యుణ్ణి గత అనేక సంవత్సరాలుగా ఈ సేవాశ్రమంతో వాడు అనుబంధం ఉంది. ఒకసారి నేను సేవాశ్రమానికి వెళ్లినప్పుడు అక్కడి వాతావరణం చూసి చాలా ముచ్చటపడ్డాను. వృద్ధులపట్ల తీసుకుంటున్న సంరక్షణచర్యలు చూసి ఎలతో సంతోషించాను. నేను అంతకుముందు చాలా కార్పొరేట్ స్థాయి వృద్ధాశ్రమాలు చూశాను, కానీ ఈ సేవాశ్రమాన్ని మాత్రమే వృద్ధులకు ఒక సొంత ఇల్లుగా ఉందని నేను భావించాను. అందుకే నేను ఈ సేవాశ్రమంతో అనుబంధం పెట్టుకుని వారిలో ఒకరిగా చేరాను.



వారికి సహాయ సహకారాలు అందచేస్తున్నాను. సేవాశ్రమం ఆవరణలో అనేక పండుగలు చేసుకుంటూ ఉంటాం. ఈ మధ్యే హోలీ పండుగ చేసుకున్నాం. సేవాశ్రమంలో ఉన్న వృద్ధులందరూ ఎంతో సంతోషంగా ఉండడానికి నా వైపు నుంచి నేను ప్రయత్నం చేస్తాను. ఈ ఆశ్రమం ఇదేవిధంగా సంతోషంగా ముందుకు సాగాలని నేను కోరుకుంటున్నాను.

సేవాశ్రమం కమిటీ సభ్యుడు మేజర్ జనరల్ ఎ. రవీంద్రకుమార్ మాట్లాడారు. ఈ సేవాశ్రమాన్ని ప్రారంభించి 25 సంవత్సరాలుగా ఆశ్రమం అభివృద్ధికి పాటుపడుతున్న మూలకారకులు మా ఎం.వి.భద్రంగారికి నా శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. సేవాశ్రమంతో ఈ మధ్యకాలంలోనే అనుబంధం ఏర్పరచుకుని సేవలు అందించటానికి నేను వెళుతున్నాను. భద్రంగారు చేసిన కృషితో పోల్చిచూస్తే మేము చేసింది చాలా స్వల్పం. ఈ సేవాశ్రమంలో ఉన్న వయోవృద్ధులందరూ చాలా సంతోషంగా ఉండటానికి కారకులు ఎం.వి.భదంగారు, భద్రంగారికీ, ఆయనకు తోడుగా ఇన్ని సంవత్సరాలుగా సహాయంచేస్తున్న లక్ష్మిగారికీ ఇద్దరికీ ఈ క్రెడిట్ అంతా దక్కుతుంది.

ఇంతకుముందు వక్తలు చెప్పినట్టుగానే 25 సంవత్సరాల క్రితం ఏర్పడినదైనప్పటికీ ఆశ్రమవాసుల్ని సొంత పిల్లలుగా చూసుకుంటూ ఈ ఆశ్రమం ఎంతో అభివృద్ధి చెందటానికి కారకులు భదంగారే. ఈ సేవాశ్రమాన్ని ఆయన సొంత ఇల్లుగా, ఆశ్రమంలో ఉండే వారందరినీ తన సొంత పిల్లలుగా చూసుకుంటూ సంరక్షణచర్యలు చేపట్టారు. నేను వారికి మరోసారి అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.తొలుత వినాయక స్తోత్రంతో స్వాగత నృత్యం చేసిన చిన్నారి కీర్తికి సీతారామయ్యగారు భద్రంగారు, లయన్ విజయకుమార్, రోజారమణి ప్రభృతులు అందరూ కలిసి పుష్పగుచ్ఛం, జ్ఞాపిక అందచేశారు. ఆమెకు శాలువాకప్పి సన్మానించి ఆల్ ద బెస్ట్ చెప్పారు.

## సినీనటి రోజారమణి ప్రసంగం

అందరికీ శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. మానవ సేవే మాధవ సేవ అంటారు. అక్షరాలా ఈ సేవాశ్రమమే దానికి నిలువెత్తు ఉదాహరణ. మనలో చాలామంది అనుకుంటూ ఉంటాం. సమాజానికి సేవ చేయాలి. అనుకుంటాం. ఎవరైనా ఆపదలో ఉంటే కాపాడాలి, సమస్యలు ఉంటే వారికి సేవచేయాలి.. ఇంకా చాలాచాలా చేయాలి. అనుకుంటాం. అయితే మనకుండే సమస్యలవల్ల మన జీవన విధానంవల్ల రేపు చేద్దాంలే. ఎల్లుండి చేద్దాంలే అని తప్పించుకుంటూ ఉంటాం. ఎందుకంటే సేవ చేయడం అనేది చాలా కష్టమైన పని. అదొక గొప్ప సంకల్పం. అంతకుమించి సేవ చేయాలని అనుకునేవారికి గొప్ప మనసు ఉండాలి. అలాంటి గొప్ప మనసున్న ఎం.వి. భద్రంగారిని నేను మనస్పూర్తిగా అభినందిస్తున్నాను.



పిల్లల మధ్య జీవన శైలి సూటవ్వని కుటుంబాలకు చెందిన వారు ఇక్కడకు వచ్చి ఎంతో హాయిగా గడుపుతున్నారు. ఎలాంటి కాలక్షేపం లేక చెప్పుకోలేని డిప్రెషన్లోకి వెళ్లిపోతున్న వృద్ధులందరూ ఇలాంటి చోట్లకి వచ్చి ఎంతో హాయిగా గడుపుతున్నారు.

ఇప్పుడు ఇక్కడ మాట్లాడిన వెంకటరెడ్డిగారే దీనికి నూటికి నూరు శాతం ఉదాహరణ. ఈ ఆశ్రమంలో ఉండేవారు ఎంత క్రమశిక్షణగా ఉంటున్నారో వారు ఎంత ఆహ్లాదంగా బతుకుతున్నారో మన కళ్లెదుటే ఇక్కడ మనం ఆయన మాటల్లో విన్నాం. ఆయన మాటలే మనకు అర్ధమయ్యాయి. ఆయన మాటలు విన్న తర్వాత ఒక తెలియని ఆనందం మనలో కలిగింది.

ఇంతకుముందు ఈ సేవాశ్రమం గురించి నిజంగా నాకు తెలీదు. కానీ మా బ్రదర్ సుబ్రహ్మణ్యంగారు ఒకసారి ఫోన్లో మాట్లాడుతూ ఈ సేవాశ్రమం గురించి చెప్పారు. సేవాశ్రమం మీరూ చూడాలి అని చెప్పారు. ఒక బుధవారం ఆయనతో కలిసి నేను వెళ్లాను. ఒక పెద్ద కేకు తీసుకెళ్లి ఆ సేవాశ్రమంలో వృద్ధులమధ్య ఆ కేకు కోశాను. ఎందుకంటే భక్త ప్రహ్లాద సినిమా విడుదలై 50 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా (రోజారమణి ఆ సినిమాలో భక్త ప్రహ్లాద పాత్ర పోషించారు) ఆ సెలబ్రేషన్ని అలా వాళ్ల మధ్య చేసుకున్నాను. ఆ రోజు నేను కేక్ కోసి వాళ్ల మధ్య కూర్చుని భోజనం చేశాను, ఎంతో ప్రశాంతంగా, ఎంతో ఆనందంగా వారితో గడిపాను.

సేవాశ్రమం అంటే కొడుకుల నిర్లక్ష్యానికిగురైన తల్లిదండ్రులే అక్కడుంటారని నేను అనుకున్నాను. కానీ కొడుకులు బాగా చూసుకున్నప్పటికీ కూడా, పిల్లలు ఉన్నా కూడా కొడుకుల బిజీ జీవితం కారణంగా లోన్లీగా ఫీలయ్యే తల్లిదండులు,

**సేవాశ్రమంలో గ్రంథాలయం, ధ్యానం, వ్యాయామం, వాకింగ్, ఒకళ్లనొకరు చక్కగా పలకరించుకోవటం, వంటి ఆహ్లాదకరమైన వాతావరణం మధ్య వారు జీవిస్తున్నారు.**

అలాంటి స్థలం ఉంటే ఒక 100మందిని అక్కడ పెట్టుకుని అలా మనంకూడా ఉంటే 100 సం॥లకంటే ఇంకా ఎక్కువ కాలం మనం బతుకుతామని నాకు అనిపిస్తోంది. ఈ ఆశ్రమ నిర్వహణకు ఒక లేడీ ఇన్చార్జి ఉన్నారు. సేవలు చేస్తున్నారు. ఈ రజతోత్సవ వేడుకలకు హాజరైన రోశయ్యగారి లాంటి ప్రముఖులందరూ ఎంతో ఆసక్తికరంగా వచ్చి పాల్గొన్నారు.

ఆ ఆశ్రమం కూడా ఎంతో ప్రశాంత వాతావరణంలో కాలుష్యరహితంగా, ఆహ్లాదకరమైన వాతావరణంలో చెట్లతో నిండి ఉంది.అక్కడ నివసిస్తున్న ప్రతి ఒక్కరూ కూడా ఎంతో సంతోషంగా, ఆనందంగా ఉన్నారు. అక్కడున్న పత్రి ఒక్కరిలోనూ ఆనందాన్ని చూశాను. కుటుంబానికి దూరంగా ఉండడం, పిల్లలకు దూరంగా ఉన్నాం అనే బాధ వారిలో కనపడలేదు. నేను కూడా వెళ్లి పొద్దున్నుంచి సాయంతం దాకా అక్కడ గడుపుతాను అని చెప్పాను. ఈ కార్యకమం నిర్వహించిన నిర్వాహకురాలు లలిత గారుకూడా ఎంతో చక్కగా స్టైలిష్గా యాంకరింగ్ చేశారు.ఆశ్రమం పెట్టటం ఒక వతైతే ఆశ్రమం నిర్వహించటం మరో ఎత్తు. ఈ నిర్వహించే బాధ్యత చాలా కష్టం.

ఆశ్రమంలో ఉన్నవారిని డీల్ చేయటం ఇంకా కష్టం. ఎంతో ఓర్పు, సహనంతో ఈ కార్యక్రమాలన్నీ చేస్తున్న వారందరికీ పేరుపేరునా నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. ఇలాంటి ఆశ్రమాలు రాకూడదని గతంలో అను కునేదాన్ని కానీ వృద్ధులందరూ సంతోషంగా ఉండే ఇలాంటి ఆశ్రమాలు ఇంకా ఎన్నెన్నో రావాలని కోరుకుంటున్నాను. గోమాత నవీన్ గారు ఒక లిఫ్ట్ ని ఈ ఆశ్రమానికి ఉచితంగా ఇవ్వటం సంతోషదాయకం. ఆయనకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను. ఇలాంటి సేవాశ్రమాలకు పత్రికల్లోనూ, మీడియాలోనూ ఎక్కువ ప్రచారం రావాలి. అప్పుడే దాతలనుంచి మంచి విరాళాలు లభిస్తాయి.

## మంచిరోజు, మధురమైన రోజు



**ఈ సందర్భంగా సేవాశ్రమం రజితోత్సవ వేడుకలకు చిహ్నంగా ఒక అతి పెద్ద కేకును వేదికమీదకు తీసుకువచ్చి సభలో పాల్గొన్న అతిథులందరూ దానిని కోసి అందరికీ పంచిపెట్టారు. వెనకనుండి బ్యాక్ గ్రౌండ్లో ఈ రోజు మంచిరోజు... మధురమైనది మరపురానిదీ సేవాశ్రమం పుట్టినరోజు... ఈ రోజు మంచిరోజు అనే పాట పాడుతుంటే, అత్యంత ఆనందకరమైన వాతావరణంమధ్య సేవాశ్రమం పుట్టినరోజు వేడుక చేశారు.**

## లయన్ విజయకుమార్

సేవాశ్రమం సంయుక్త కార్యదర్శి లయన్ విజయకుమార్ ప్రసంగించి చివరిలో వందన సమర్పణచేశారు. ఇవాళ చాలామంచిరోజు. అందరూ వచ్చినరోజు. ఈ కేకు తయారు చేసిన కంపెనీకూడా కాకతాళీయంగా 25 సంవత్సరాలుపూర్తిచేసుకుని రజతోత్సవం చేసుకోవడం కూడా సంతోషదాయకం. వారికి కూడా అభినందనలు. ఇవాళ ఈ ఆశ్రమం ఈ స్థితిలో ఉందంటే మా భద్రంగారే ప్రధాన కారకులు. అప్పటి తొలి అధ్యక్షులు మంతెన రామలింగరాజుగారు.

**మా ఉపాధ్యక్షులు అట్లూరిసుబ్బారావుగారు. ఆయనంత బిజీపర్సన్ని ఇంతవరకూ నేను చూడలేదు. ఎన్ని కంపెనీల్లో ఆయన డైరెక్టర్గా ఉన్నారో, ఎంత బిజీగా ఉంటారో, అయినాగానీ మా ఆశ్రమానికి ఎప్పుడు కావాలంటే అప్పుడు అండగా నిలబడి చాలా వరకు మా ఆశ్రమం కోరికలన్నీ తీర్చిన మహానుభావుడు. అలాంటివారికి ముందుగా మేం మా ధన్యవాదాలు, నమోవాకాలు తెలియజేస్తున్నాం.**

మా అధ్యక్షులు సీతారామయ్యగారు, తొంభైఏళ్ళ వయసులో కూడా ముప్పైఏళ్ళ వయసు కుర్రాడిలాగా పనిచేస్తారు. ఉదయం ఎనిమిదిన్నరకల్లా ఆఫీసులో ఉంటారు. మనం ఎంతమంది ఆ సమయానికి లేస్తామో తెలియదు. అలాంటివారు మా అధ్యక్షులుగా ఉండటం మాకు గర్వకారణం. అలాంటివారి సూచనలతో, ఆశీస్సులతో, మా ఉపాధ్యక్షులవారి సలహాలతో వారి యొక్క సహకారంతో... అంతకంటే ముఖ్యంగా కార్యదర్శి భద్రంగారు మహానుభావుడు. తన జీవితాన్నే అంకితం చేశారు.



ఇరవై ఐదు సంవత్సరాలు కుటుంబాన్ని కూడా వదిలిపెట్టి సేవాశ్రమంలోనే ఉంటూ, సేవలు అందించారు. తర్వాత లక్ష్మి ఇరవైఐదేళ్ళనుంచి ఆవిడ ఆశ్రమంలో ఉండిపోయింది తను. ఒకతల్లిగా, ఒక చెల్లిగా, ఒక అక్కగా... ఎలా అంటే అలా ఇమిడిపోయే స్వభావం గల లక్ష్మిగారు వృద్ధులకు సేవచేస్తూ ఉంది. ఆవిడకు కూడా మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఇక మా డాక్టరుగారు కల్నల్ మెహతాగారు, వారం వారం ఆశ్రమానికి వచ్చి, అందరికీ పరీక్షలు చేసి ఉచితంగా మందులు ఇచ్చి అందరి ఆరోగ్యాన్ని కాపాడుతున్న వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అదేవిధంగా మా అన్నయ్యగారు మిలిటరీ మేజర్ జనరల్ రవికుమార్ గారు ఆయన ప్రోత్సాహంతోనే నేను ఈ రోజున దీనిని టేకప్ చేయగలిగాను. వారికి కూడా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం. అదేవిధంగా టి.సి.ఎస్ వైస్ ప్రెసిడెంట్ రంగనాథంగారు చాలా ఉన్నతస్థానంలో ఉన్నాగానీ చాలా నిరాడంబరంగా ఉంటారు. గొప్పసేవలు అమోఘంగా చేస్తారు. ఇక బ్రహ్మయ్య అండ్ కంపెనీలో కీమ్యాన్ కోటేశ్వరరావుగారు. ఎంతో పెర్ఫెక్ట్. సభలోకి రమ్మన్నాగానీ రాలేదు. చాలా బాగా సేవలు చేస్తారు. క్లీన్ అండ్ నీట్ జంటిల్మెన్ కోటేశ్వరరావుగారికి కూడా మాఅభినందనలు తెలియజేస్తున్నాం.

అదేవిధంగా ఎంతో అద్భుతంగా ఇవాళ ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన మా తమ్ముడు రామకృష్ణ, ఆయన భార్య లలిత ఎంతో గొప్పగా సంగీత విభావరి నిర్వహించి అందరినీ అలరించారు.

ఈసభకు హాజరైన మా చెల్లెలు రోజారమణి ఆశ్రమం చూడకముందు ఒక అభిప్రాయం, చూసిన తర్వాత మరో అభిప్రాయంతో ఇలాంటి ఆశ్రమాలే కావాలంటోంది ఆమె. ఈరోజు మనందరితో గడిపినందుకు మా చెల్లెలికి ధన్యవాదాలు. ఈ కార్యక్రమంకోసం కృషిచేసిన అందరికీ వందనాలు, ఎంతోమంది మహానుభావులు అందరికీ ధన్యవాదాలు. అదేవిధంగా ముఖ్యంగా మా ఇన్మేట్స్ అందరికీ ధన్యవాదాలు. ఇంతదూరం వచ్చి వారందరూ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారి తరపున మాట్లాడిన వెంకటరెడ్డిగారు రిటైర్డ్ హెడ్మాస్టర్. నిజంగానే ఆయన మిలిటరీ మేన్లాగా ఉంటారు. మేం అందరం ఉపాధ్యాయకులం. వారికి ధన్యవాదాలు.

## సభికులను మంత్రముగ్ధుల్ని చేసిన సేవాశ్రమం దృశ్యరూప చిత్రం

సభా ప్రారంభానికి ముందు సేవాశ్రమం వీడియోను వేదికపై ఏర్పాటుచేసిన తెరపై ప్రదర్శించారు. దానిని అందరూ తిలకించారు. దిండిగల్ సమీపంలోని అన్నారంలోని సేవాశ్రమం ప్రాంగణాన్ని వృద్ధాశ్రమ భవంతిని ఆహ్లాదకరమైన ఆ పరిసరాలతోపాటు సేవాశ్రమంలో ఉన్న గార్డెన్, లైబ్రరి, వైద్యసదుపాయాల విభాగం, సి.సి. కెమెరాలు, జిమ్, వృద్ధులు నివసించే వసతి గృహాలు, కిచెన్ రూం వంటి అన్ని ప్రదేశాలను వేదికపై ఏర్పాటు చేసిన తెరమీద దృశ్యరూపంలో చూపించి అక్కడ వసతులన్నీ వివరిస్తూ సభకు హాజరైన అతిథుల్లో స్ఫూర్తి నింపారు.

బాలానగర్కు 24 కి.మీ. దూరంలో హైదరాబాద్ నర్సపూర్ ప్రధాన రహదారి పక్కనే పచ్చని పంటపొలాల మధ్య ప్రశాంతమైన, పరిశుభ్రమైన వాతావరణంలో సకల రవాణా సదుపాయాలతో ఏర్పడిన రెండంతస్తుల సువిశాల ప్రాంగణమే ఈ వృద్ధాశ్రమం. విశాలమైన ప్రదేశంలో చక్కనిగాలి. వెలుతురు, సౌకర్యాలతో అలరారుతున్న ఈ భవనంలో ఎస్.వి.ఎలివేటర్స్ అధినేత గోమాత నవీన్, ఉదారభావంతో ముందుకు వచ్చి ఉచితంగా లిఫ్ట్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ వృద్ధులుమెట్లు ఎక్కి పైకి వెళ్లలేని స్థితిలో ఉంటారు కాబట్టి వారు సులభంగా పైకి, కిందికి తిరగటానికి ఈ లిఫ్ట్ సదుపాయం ఏర్పాటు చేసి వారిని సునాయాసంగా పై అంతస్థుల్లోకి వెళ్లి విశ్రాంతి తీసుకోవాలనే ఉద్దేశంతోనే ఈ లిఫ్టసౌకర్య ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

ఈ ఆశ్రమంలో 300చ.అ.ల విస్తీర్ణంలో గ్రంథాలయం, 1000 చ.అ.ల విస్తీర్ణంలో భోజనశాల ఉన్నాయి. నిరంతరం నీటి సరఫరాకి బోరు, ఓవర్ హెడ్ట్యాంక్, నీటిని శుద్ధిచేసే యంత్రాలు ఈ సేవాశ్రమంలో ఉన్నాయి. వసతి సౌకర్యాలలో ఏమాత్రం రాజీ పడకుండా ప్రతి గదిలోనూ ఏటాచ్డ్ బాత్రూమ్లు, రైటింగ్ టేబుల్, అల్మారాలు ఏర్పాటు చేశాం. 20,000కు పైగా ఉత్తమ గంథాలు, వార్తా దినపత్రికలు, ఈ గంథాలయంలో ఉన్నాయి. వయోవృద్ధుల పఠనాభిలాషను ఇవి నెరవేరుస్తాయి. పరిశుభమైన, రుచికరమైన ఆహారం అందించేందుకు అత్యాధునికమైన భోజనశాల, వంటసామాగ్రితోపాటు విశాలమైన భోజనశాలలో ఎయిర్ కూలర్లు.

టివి సౌకర్యం కూడా ఏర్పాటు చేశారు. పచ్చదనాన్ని ప్రతిబింబించే ఉద్యానవనంలో ఎన్నో రకాల పుష్పాలు ఉన్నాయి. వృద్ధులకు నిత్యం మనోల్లాసం కలిగిస్తుంది ఈ వాతావరణం. రసాయన ఎరువులు లేకుండా కావలసిన కూరగాయలు కూడా ఇక్కడే పండిస్తున్నారు. కాలుష్యరహితమైన తాగునీరు, మార్కెట్లో లభించే మినరల్ వాటర్ తో సమానంగా ఇక్కడ వృద్ధులకు అందిస్తున్నారు. యోగా, ధ్యానం చేసుకోవటానికి ఇక్కడి ఉద్యానవనం ఎంతో అనువుగా ఉంటుంది. నిరంతరం విద్యుత్ సరఫరాకు జనరేటర్ ఉంది.

వృద్ధుల ఆరోగ్యం కాపాడేందుకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. సమీపంలో ఉండే ఆస్పత్రుల సహాయంతో అత్యవసర సేవలు, అంబులెన్సు సదుపాయం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఈ వీడియో లో వృద్ధులు కూడా తమఅభిప్రాయం వ్యక్తం చేశారు. సమగ్రప్రణాళికతో, శాశ్వత సదుపాయాలతో సేవలందిస్తున్న వయోవృద్ధుల ఆశమ్రం నిర్విఘ్నంగా కొనసాగుతోందని రజతోత్సవం చేసుకునే స్థాయికి ఈ ఆశమ్రం ఎదిగిందని వయోవృద్ధులకందరూ బాసటగా నిలబడాలని ఇదొక సేవాయజ్ఞం అని దీనికి నేను సైతం అంటూ పత్రి ఒక్కరూ, వస్తురూపేణా, ధన రూపేణా సహాయం అందించాలని మానవ సేవే మాధవ సేవగా భావించాలని ఈ విజువల్ వీడియోలో తెలియచేశారు. సభకు హాజరైన అతిథులందరూ ఈ వీడియోను తిలకించి కరతాళ ధ్వనులు చేశారు.

## వృద్ధుడి శ్రావ్యమైన గీతాలతో అలరించిన సంగీత విభావరి

ఈ సందర్భంగా శ్రావ్యమైన సంగీత విభావరితో సభ ఆరంభమైంది. ఇందులో ఒక ప్రత్యేకత ఏమిటంటే 68 ఏళ్ల వయసుగల శివరామకృష్ణ అనే ఒక వ్యక్తి ఎంతో ఉత్సాహంగా, శ్రావ్యంగా పాటలు పాడుతున్నారు. ఆయన సింగరేణి కాలరీస్లో పనిచేసి రిటైరైన వృద్ధుడు మాత్రమే కాదు, ఆ వయసులో ఎంటెక్ చదివి ఒకకాలేజీలో అధ్యాపకుడుగా పనిచేయటం సేవాశ్రమం రజతోత్సవ వేడుకల నేపథ్యంలో ఒక గుర్తించదగిన అంశంగా ఉంది. రిటైరైన తరువాత జీవితం అయిపోలేదు. ఇంకా జీవితం ఎంతో ఉంది అనే స్ఫూర్తిని నింపుతూ ఆయన ఈ సంగీత విభావరిలో పాటలు పాడటం కేవలం యాదృచ్ఛికమే అయినా ఈ సభకు హాజరైన వృద్ధులకు ఆయనొక ఇన్స్పిరేషన్ గా నిలిచారు. కాంక్రీట్ జంగిలికి దూరంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో గ్రీనరీ మధ్య సకల సదుపాయాలతో ఏర్పాటు చేసిన ఆశ్రమంలో వృద్ధులు సొంత ఇంటిలా ఫీలవుతున్నారని ఈ సంగీత విభావరి నిర్వహించిన మల్లెల వసుంధర వేదికపై చెప్పారు.